గవర్నర్ నేటి పర్యటన వివరాలు

హనుమకొండ, ఆగస్టు 27 : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం హనుమకొండ, వరంగల్ నగరంలో పర్యటించనున్నారు. ఉదయం 9.15గంటలకు హనుమకొండలోని నిట్ గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. 9.15 నుంచి 9.45 గంటల వరకు పబ్లిక్ రిప్రజెంటేటివ్స్‌తో ఇంటరాక్షన్‌లో పాల్గొంటారు. 10గంటలకు కలెక్టరేట్‌కు చేరుకుంటారు. 10.10గంటలకు కలెక్టరేట్‌లో జాతీయగీతం ఆలపిస్తారు. మధ్యాహ్నం 12.15గంటల వరకు కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్, టీఎన్జీవోలు, టీజీవోలు, హనుమకొండ, వరంగల్ జిల్లా అధికారులతో మాట్లాడుతారు. 12.15 నుంచి 2.30 వరకు కవులు, కళాకారులతో ముచ్చటిస్తారు. అక్కడే భోజనం చేస్తారు. 3 నుంచి 4గంటల వరకు రెడ్ క్రాస్ ప్రోగ్రాంలో పాల్గొంటారు. 4 నుంచి 4.40 వరకు పద్మాక్షి దేవాలయం, 4.40 నుంచి 5.10వరకు వేయిస్తంభాల గుడి, 5.10 నుంచి 5.50 వరకు భద్రకాళీ దేవాలయాన్ని సందర్శిస్తారు. 5.50కు అక్కడి నుంచి బయలుదేరి ఖిలావరంగల్‌కు చేరుకొని 6.20వరకు ఉంటారు. 6.30గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 6.40కి నిట్ గెస్ట్‌హౌస్‌కు చేరుకొని రాత్రి అక్కడే బస చేస్తారు. 29వ తేదీ ఉదయం 9గంటలకు జనగామ జిల్లాకు బయలుదేరుతారు.

ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేయాలి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 27 : హనుమకొండ, జనగామ జిల్లాల్లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల, బాలుర పాఠశాలలు, గిరిజన హాస్టళ్లలో ఉపాధ్యాయులు, వార్డెన్ల అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ప్రేమకళారెడ్డికి విద్యార్థి, గిరిజన సంఘాల ఆధ్వర్యం లో వినతిపత్రం అందజేశారు. ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ మాట్లాడుతూ సాధారణ బదిలీల్లో భాగంగా స్టేషన్‌ఘనపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులను అక్కడి నుంచి అక్రమంగా బాలసముద్రం గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో డిప్యూటేషన్‌పై వార్డెన్ పోస్ట్ ఇచ్చారని, బాలుర పాఠశాలలో మహిళకు వార్డెన్ పోస్ట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి, కేయూ స్కాలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్యా హుస్సేన్‌నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

లింగమూర్తికి మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ

పరకాల, ఆగస్టు 27 : మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తిని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. మున్సిపల్ పరిధిలోని సీతారాంపురం లో లింగమూర్తి తండ్రి రాజయ్య ఇటీవల మృతిచెందగా, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బండి సారంగపాణి, తిరుపతిరెడ్డి, నవీన్, వెంకటేశ్వర్లు, నాగరాజు పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రమదానం

ఆత్మకూరు, ఆగస్టు 27 : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆత్మకూరు శాఖ ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి దేవాలయం పరిసరాల్లో మంగళవారం చెత్తను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఖండ సేవా ప్రముఖ వెల్దె కపిల్‌దేవ్, ఖండ కుటుంబ ప్రబోధన్ ప్రముఖ్ వంగాల బుచ్చిరెడ్డి, ఖండ ధర్మ జాగరణ్ ప్రముఖ్ నాగబండి శివప్రసాద్, ఖండ సామాజిక, సామరస్యత ప్రముఖ్ టింగిళికారి సత్యనారాయణ, ఖండ కార్యవాహ కందకట్ల విజయ్‌కుమార్, గోపిరెడ్డి మోహన్, రిటైర్డ్ టీచర్ శంకర్‌జీ, సాయిసేన్ పాల్గొన్నారు.

చెత్తను తొలగిస్తున్న స్వయం సేవక్ సభ్యులు

ఈఎల్ఎస్‌లో అదుపు తప్పిన రైలింజన్

తప్పిన ప్రమాదం

కాజీపేట, ఆగస్టు 27 : కాజీపేట రైల్వే ఎలక్ట్రికల్ లోకో షెడ్డు (ఈఎల్ఎస్)లో రైలింజన్ మంగళవారం అదుపుతప్పి ముందుకు కదిలింది. మరమ్మతుకు గురైన ఎలక్ట్రికల్ రైలింజన్‌కు డౌన్ లైన్ మీదుగా ఈఎల్ఎస్ షెడ్డుకు తీసుకువచ్చారు. రైలింజన్‌ను ఫిట్ వీల్ లేట్ సెక్షన్‌లో వీల్స్ త్రూ చేసేందుకు నిలిపి డ్రైవర్ దిగిపోయాడు. ఆపిన రైలింజన్ ఒక్కసారిగా ముందుకు కదలడంతో ఆ సెక్షన్‌లోని షెడ్డు రేకులు ధ్వంసమయ్యాయి. ఆ సమయంలో కార్మికులు లేకపోవడంతో ప్రాణనష్టం తప్పిందని కార్మికులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న రైల్వే ఉన్నతాధికారులు సికింద్రాబాద్ నుంచి వచ్చి విచారణ చేపట్టినట్లు సమాచారం.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

- కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి
- సీడీఎంఏ వీపీ గౌతం
- కాళోజీ కళాక్షేత్రం, నయీంనగర్ కల్వర్టు పనుల పరిశీలన

కుడా కార్యాలయంలో సమీక్ష చేస్తున్న సీడీఎంఏ వీపీ గౌతమ్

వరంగల్, ఆగస్టు 27 : పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సీడీఎంఏ వీపీ గౌతం అధికారులను ఆదేశించారు. మంగళవారం కాళోజీ కళాక్షేత్రం, నయీంనగర్ కల్వర్టు పనులను పరిశీలించారు. కుడా చేపట్టిన ఉనికిచర్ల, మడిపల్లి వెంచర్లను సందర్శించారు. అనంతరం కుడా కార్యాలయంలో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డితో కలిసి గౌతం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ జయంతి అయిన సెప్టెంబర్ 9వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం చేయనున్నారన్నారు. తుది దశకు చేరుకున్న కళాక్షేత్రం పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే నయీం నగర్ బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్రిడ్జి ప్రాంతాన్ని మొక్కలతో అందంగా సుందరీకరించాలని సూచించారు. కుడా ఆధ్వర్యంలో చేపట్టిన మడిపల్లిలోని మా సిటీ, ఉనికిచర్లలోని యూ సిటీని దశలవారీగా అభివృద్ధి చేయాలన్నారు. ఇప్పటికే వేలం నిర్వహించిన ప్లాట్లలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు భూ సేకరణ పనుల్లో వేగం పెంచాలని ఆయన సూచించారు. హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద, షేక్ రిజ్వాన్ బాషా, కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్‌రెడ్డి, హెచ్‌వో రమేశ్, బల్దియా డిప్యూటీ కమిషనర్ రవీందర్, కుడా ఈఈ భీమ్‌రావు, ఏఈ రాగి శ్రీకాంత్, సతీశ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ, ఆగస్టు 27 : పేదల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం 51, 59 డివిజన్ల పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, అలీపుర, బడిమసీద్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ విషజ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది వార్డుల్లో పర్యటిస్తూ జ్వర పరీక్షలు చేయాలని ఆదేశించారు. డ్రైనేజ్, అంతర్గత రోడ్ల నిర్మాణాలు, పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ సిబ్బంది చెత్తాచెదారం తొలగించాలని, లేకపోతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తమకు సొంతిళ్లు లేవని చెప్పిన మహిళలకు త్వరలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఆత్మకూరు, ఆగస్టు 27 : పార్టీలకతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరులోని రైతువేదికలో మండల కేంద్రానికి చెందిన 52మందికి రూ.52,06,032 విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 18 మందికి రూ.4లక్షల 22వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, దామెర మండలానికి చెందిన 16 మందికి రూ.16,01,856 విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 18మందికి రూ.5లక్షల 40వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంఆర్ఐ రవీందర్‌రావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బీరం సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, కంచె రవికుమార్, బయ్య కుమార్, తన్గుల సందీప్, కక్కెర్ల రాజు, ముద్దం సాంబయ్య, తిరుపతి పాల్గొన్నారు.

ఆత్మకూరు రైతువేదికలో కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

పీహెచ్‌సీల్లో అధికారుల తనిఖీలు

వరంగల్, ఆగస్టు 27 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు చేశారు. మంగళవారం జిల్లాలోని ఎల్కతుర్తి, ఆత్మకూర్, ఉప్పల్, పెద్దమ్మగడ్డ ఆరోగ్య కేంద్రాలను అధికారులు సందర్శించి అక్కడ నమోదైన సీజనల్ వ్యాధుల కేసుల వివరాలను సేకరించారు. ప్రతి రోజు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇంటింటా జ్వర సర్వే తీరును పరిశీలించారు. జ్వరాలు ఎక్కువగా నమోదు అవుతున్న గ్రామాలను గుర్తించి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి మహేందర్, క్షయ నియంత్రణాధికారి హిమబిందు, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి ఇఫ్తికార్ ఆహ్మద్, ఎంహెచ్ఎన్ ఇన్‌చార్జీ పీవో నాగరాజు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో జ్వర కేసుల వివరాలను సేకరిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

29న దివ్యాంగుల ప్రత్యేక శిబిరం

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 27 : సమగ్ర శిక్ష, ఏఐఐఎంసీవో ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఈ నెల 29న హనుమకొండలోని జిల్లా విద్య, శిక్షణ సంస్థ (డైట్)లో జిల్లా స్థాయి ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్లు డీఈవో వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యులు దివ్యాంగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా ఉపకరణాలను అందజేస్తారని, ఆధార్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, సదరం సర్టిఫికెట్ (వైకల్యం 40 శాతం కన్నా ఎక్కువ ఉండాలి), రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో ఉదయం 9 గంటల వరకు డైట్‌కు రావాలని కోరారు.

స్తంభాన్ని అల్లుకున్న చెట్ల కొమ్మల తొలగింపు

'నమస్తే' కథనానికి స్పందన

శాయంపేట, ఆగస్టు 27 : విద్యుత్ స్తంభానికి చెట్ల కొమ్మలు అల్లుకొని ప్రమాదకరంగా మారగా వాటిని విద్యుత్ అధికారులు తొలగించారు. ఈనెల 17న 'పొలాల్లో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు' శీర్షికన 'నమస్తే'లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. శాయంపేట నుంచి ఆరెపల్లికి వెళ్లే దారిలో మూలమలుపు వద్ద ఉన్న స్తంభాన్ని చెట్ల కొమ్మలు పూర్తిగా కమ్మేశాయి. పత్రికలో కథనం రావడంతో విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి, చెట్ల కొమ్మలను తొలగించారు.

నేడు డయల్ యువర్ వరంగల్-1 డీఎం

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 27 : ఆర్టీసీ వరంగల్-1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం బుధవారం డయల్ యువర్ డీఎం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు 9959226047 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్ల ప్రయాణికులు తమ సలహాలు, సూచనలు తెలపాలని కోరారు.

30న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 27 : హనుమకొండలోని జేఎన్ఎస్‌లో ఈ నెల 30న జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి సారంగపాణి తెలిపారు. అండర్-8, 10, 12, 14, 16, 18, 20 బాయ్స్ అండ్ గర్ల్స్‌కు ఉదయం 9.30 గంటలకు ఈవెంట్స్ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు బర్త్ సర్టిఫికెట్, స్కూల్ లెటర్ హెడ్‌తో ఈ నెల 29లోగా జేఎన్ఎస్‌లో తమ పేర్లు ఎంట్రీ చేసుకోవాలన్నారు. వివరాలకు 9390104499, 9441086556, 9912022188 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

విద్యుత్‌కాంతుల్లో మినీ ఈఫిల్ టవర్

వరంగల్, ఆగస్టు 27 : బాలసముద్రం జంక్షన్‌లోని ఈఫీల్ టవర్ వెలిగిపోతోంది. నగర సుందరీకరణలో భాగంగా గ్రేటర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పదిరోజుల క్రితం ఏర్పాటు చేసిన ఈఫిల్ టవర్‌ను విద్యుత్ దీపాలను అమర్చి మంగళవారం వెలిగించారు. లైటింగ్‌తో ఏర్పాటు చేసిన ఈఫిల్ టవర్‌ను చూసేందుకు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సెల్ఫీలతో సందడి చేశారు.

సర్వీసులను పెంచాలి

పరకాల, ఆగస్టు 27 : పరకాల డిపో పరిధిలో ఆర్టీసీ బస్సు సర్వీసులు పెంచాలని ప్రయాణికులు డీఎం రవిచంద్రను మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో కోరారు. డిపో పరిధిలో డీలక్స్ సర్వీసులు తక్కువగా ఉన్నాయని, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తున్నదన్నారు. డీలక్స్ సర్వీసులను పెంచాలని, పరకాల నుంచి హుజూరాబాద్, కరీంనగర్, వేములవాడకు బస్సు సౌకర్యం కల్పించాలని, పరకాల నుంచి ములుగు మీదుగా ఏటూరునాగారానికి ఎక్స్‌ప్రెస్ సర్వీసులను వేయాలని కోరారు. దీంతో పాటు పలు రూట్లలో బస్సు సౌకర్యం పునరుద్ధరించాలన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

మాట్లాడుతున్న దామోదర్

నయీంనగర్, ఆగస్టు 27: హైడ్రా తరహాలో తెలంగాణలోని ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. హనుమకొండ రాంనగర్‌లో మంగళవారం వినియోగదారుల సలహాసంఘం ఏర్పాటు చేసిన చైతన్య సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన హైడ్రాను కొనసాగించాలన్నారు. వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, సభ్యులు రావుల రంజిత్, కవిరాజ్, ఇందిర, జ్యోత్స్న, సతీశ్, న్యాయవాదులు హైమావతి, శ్రీదేవి పాల్గొన్నారు.

ఎట్టకేలకు కదిలిన అధికార యంత్రాంగం

మొరాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఐనవోలు, ఆగస్టు 26 : 'పట్టుకున్న మొరం దొంగల పాలేనా?' అనే శీర్షికన నమస్తే తెలంగాణ దినపత్రికలో వార్త సోమవారం ప్రచురితమైంది. దీంతో మామునూర్ ఏసీపీ తిరుపతి స్పందించి తహసీల్దార్ విక్రమ్‌కుమార్, మైనింగ్ ఆర్ఐ, ఎస్సైతో కలిసి మంగళవారం జాయింట్ యాక్షన్‌గా ఫీల్డ్ విజిట్ చేయాలని నిర్ణయించారు. మంగళవారం ఎస్సై శ్రీనివాస్, మైనింగ్ ఆర్ఐ చంద్రకళ, రెవెన్యూ ఆర్ఐ రాణి మొరం డంపును పరిశీలించారు. మొరం ఎంత నిల్వ ఉందనే వివరాలు తీసుకున్నారు. మొరం సుమారు 22 టన్నుల వరకు ఉంటుందని అంచనా వేశారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ఎల్కతుర్తి, ఆగస్టు 27 : చిన్న వయసులోనే పెళ్లి చేయడం వల్ల కలిగే నష్టాలు, అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాలను అరికట్టాలని ఎంపీడీవో విజయ్‌కుమార్ చెప్పారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం బచ్‌పన్ బచావో ఆందోళన్, కైలాశ్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, షేర్ ఎన్‌జీవో రూపొందించిన 'తస్మాత్ జాగ్రత్త' వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

పీహెచ్‌సీలను తనిఖీ చేసిన డీఐవో

కమలాపూర్, ఆగస్టు 27 : మండలంలోని కమలాపూర్, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి మహేందర్ మంగళవారం తనిఖీ చేశారు. ఆస్పత్రుల్లో రికార్డులు, వ్యాక్సినేషన్, అడ్మినిస్ట్రేషన్, క్వాడర్ స్ట్రెంత్ విషయాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయనని, విధుల్లో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. డాక్టర్లు రాంబాబు, పద్మశ్రీ, మాధవి ఉన్నారు.

మోడల్ స్కూల్ వసతి గృహం తనిఖీ

భీమదేవరపల్లి, ఆగస్టు 27 : ముల్కనూర్‌లోని మోడల్‌స్కూల్ బాలికల వసతిగృహంతోపాటు వంగరలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ తనిఖీ చేశారు. వసతిగృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పట్టిక, భోజన మెనూ పరిశీలించారు. సీనియర్ అసిస్టెంట్ సోమేశ్, ఎంపీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, ప్రిన్సిపాళ్లు బండి కుమార్, సురేఖ పాల్గొన్నారు.

వేయిస్తంభాల గుడిలో ఏర్పాట్ల పరిశీలన

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 27 : చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల ఆలయానికి గవర్నర్ జిష్ణుదేవవర్మ బుధవారం రానున్నందున అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, హనుమకొండ సీఐ సతీశ్‌కుమార్, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రావు, డీసీపీ సలీమా, కార్యనిర్వహణాధికారి వెంకటయ్య, ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. తూర్పు ద్వారం నుంచి వారిని ఆహ్వానించి గర్భాలయంలో పూజలు చేయనున్నట్లు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు.

నేటి నుంచి సోషల్ ఆడిట్ గ్రామ సభలు

శాయంపేట ఆగస్టు 27 : ఈనెల 28 నుంచి ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఏపీవో అనిత మంగళవారం తెలిపారు. 28న కాట్రపల్లి, గోవిందాపూర్, తహరాపూర్, వసంతాపూర్, మైలారం, 29న పెద్ద కోడెపాక, కొప్పుల, 30న శాయంపేట, 31న ప్రగతి సింగారం, సూర్యనాయక్‌తండా, సెప్టెంబర్ 1న హుస్సేన్‌పల్లి, పత్తిపాక, నేరెడుపల్లి, గట్లకాని పర్తి, గంగిరేణి గూడెం, జోగంపల్లి, 3న రాజుపల్లి, కొత్తగట్టు సింగారం, నూర్జహాన్ పల్లి, సూరంపేట, నర్సింహులపల్లి, సాధనపల్లి, ఆరెపల్లి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 4న మండల పరిషత్‌లో ప్రజావేదికలో సామాజిక తనిఖీ నివేదికను బహిర్గతం చేస్తామని చెప్పారు.

నగరంలో డ్రగ్స్ కంట్రోల్ టీం తనిఖీలు

సుబేదారి, ఆగస్టు 27 : నగరంలోని కాజీపేట, వరంగల్ రైల్వే స్టేషన్లు, వరంగల్, హనుమకొండ బస్‌స్టేషన్లలో డ్రగ్ కంట్రోల్ టీం అధికారులు, డ్యాగ్‌స్కాడ్ సిబ్బంది మంగళవారం తనిఖీలు నిర్వహించారు. గంజాయి నియంత్రణలో భాగంగా ప్రయాణికుల బ్యాగ్‌లను తనిఖీ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **DEVULAPALLY SHASHIREKHA** (Old Name), W/o **DEVULAPALLY KOTESHWAR,** R/o. H.No.3-1-243/9/309, Kubera Homes, Kakatiya Colony, Hanumakonda City & Dist., Telangana State-506001., Hereby declare that I have changed my name as **DEVULAPALLY BHAVANI** (New Name) W/o **DEVULAPALLY KOTESHWAR."**

WANTED

jobs Apply Now!

★ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను. Cell: 8121225656, 8885558638.

NTW-320314

PLOTS FOR SALE

★HNK, KITS College అంబాల రోడ్‌కు & ముచ్చర్ల రోడ్‌కు కొత్తగా వస్తున్న హైవే రోడ్‌కు దగ్గరలో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మబడును. వెంటనే సంప్ర: 9553255936.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

సమావేశంలో మాట్లాడుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు కనకయ్య, రాజేశ్

కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 27 : విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు యూజీసీ స్కేల్ అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల జాయింట్ యాక్షన్ కమిటీ బాధ్యులు మాదాసి కనకయ్య, సాదు రాజేశ్, జూల సత్యం, ఫిరోజ్ పాషా, రాజేశ్వరి డిమాండ్ చేశారు. మంగళవారం యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో వారు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ అధ్యాపకులకు యూజీసీ స్కేల్ అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాతే ఉద్యోగ ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయంలో మొత్తం 2205 అధ్యాపక పోస్టులు ఖాళీ ఉండగా, కాంట్రాక్ట్ వ్యవస్థలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న అధ్యాపకులు కేవలం 1,445 మాత్రమే అని తెలిపారు. సమావేశంలో శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, సూర్యం, రాజు, సునీత, చందులాల్ పాల్గొన్నారు.

హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

ఎన్‌హెచ్ఆర్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌హెచ్ఆర్‌సీ సభ్యులు

ఎల్కతుర్తి, ఆగస్టు 27 : కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారానికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని ఎన్‌హెచ్ఆర్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్కతుర్తిలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఆర్‌సీ (నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్) జిల్లా అధ్యక్షురాలు గుగులోత్ కమలాబాయి మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీ అంటే గౌరవం లేని వారే ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతారని, చట్టాలను మరింత కఠినతరం చేసి నిందితులకు తక్షణం శిక్ష పడేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కొట్టె రేణుక, చిలుముల భాగ్య, మేరి, సాతూరి చంద్రమౌళి, గొడిశాల యాదగిరి, గొర్రె మహేందర్, దగ్గ గోపాల్‌రావు, గొర్రె కొమురయ్య పాల్గొన్నారు.

కుట్రలు ఓడి న్యాయం గెలిచింది

- భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్‌భాస్కర్
- ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంపై సంబురాలు

నయీంనగర్/శాయంపేట, ఆగస్టు 27: కుట్రలు ఓడి న్యాయం గెలిచిందని భారత జాగృతి రాష్ట్ర ఉప